AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.43/2021/SP/TS** **Date: 02-10-2021**

# మొబైల్ మెడికల్ సేవలు – రాష్ట్ర వ్యాప్త విస్తరణ

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

శ్రీ సత్యసాయి ట్రస్టు, రాష్ట్ర కన్వీనర్, శ్రీ ఎచ్.జే.దొరగారు తేదీ: 30-09-2021 నాడు శ్రీ సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల వారితో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో, ఇటీవల ప్రారంభింపబడి, అత్యాధునిక సదుపాయములు గల డెంటల్ మెడికల్ వ్యాన్ మరియు ఇతర మొబైల్ మెడికల్ మరియు వ్యాధినిర్ధారణ పరికరములతో కూడిన వ్యానుల ద్వారా ప్రత్యేక దంతవైద్య శిబిరములు మరియు వ్యాధినిర్ధారణతో కూడిన సాధారణ మరియు ప్రత్యక వైద్య శిబిరములు నిర్వహించుటకు సమావేశములో నిర్ణయము తీసుకోబడినది. ఈ సేవలను ప్రధానముగా (GHMC) ఏరియాలలో నిర్వహిస్తూ క్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించడమైనది. ఇట్టి సేవలు శ్రీవారి అవ్యాజ కరుణాకటాక్షములకు మరొక నిదర్శనము.

స్వామివారి యొక్క దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, హైదరాబాద్ మహా నగరపాలకసంస్థ (GHMC) పరిధిలో గల హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల స్లమ్ ఏరియాలలో ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించుటకు నలుగురు జిల్లా అధ్యక్షులు ముందుకు రావడం ఆనందదాయకం. దీనిలో భాగంగా, శ్రీ సత్యసాయి నిగమాగమం (హైదరాబాదు) లో అక్టోబర్ 15 వ తేదీన మొదటి మెడికల్ క్యాంప్ ప్రారంభింపబడి, ప్రతి ఆదివారం రోస్టర్ పద్ధతిలో నెలకు నాలుగు క్యాంపులు (GHMC) ఏరియాలో గల పై నాలుగు జిల్లాలలో నిర్వహింపబడును.

పెద్దల సూచన మేరకు డెంటల్ మెడికల్ క్యాంపులలో మొదటి ప్రాధాన్యత విద్యార్థులకు ఇవ్వబడును.

ప్రతి ఆదివారం స్లమ్ ఏరియాలలో నిర్వహించు మెడికల్ క్యాంపుల అనంతరం, సంబంధిత జిల్లా సేవాదళ్/సంస్థ సభ్యులు ఈ ప్రదేశాలలో భజన, బాలవికాస్, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా సంస్థ ఇక్కడి ప్రజలతో అనుబంధం పెంచు ప్రయత్నం చేయడమేగాక, వారి సామాజిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి తగు సూచనలు అందించెదరు.

10, 15 డాక్టర్లతో అన్నిరకాల రోగనిర్ధారణ పరీక్షలతో, సాధారణ మరియు ప్రత్యేక వైద్య శిబిరములు మెగా మెడికల్ క్యాంప్ రూపంలో క్రమపద్ధతిలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా అత్యంత అవసరం ఉన్న వెనుకబడిన ట్రైబల్ ఏరియాలలో నిర్వహించబడును.

ఈ మెడికల్ సేవలు నిరంతరం నిర్వహించుటకు అనుభవం ఉన్న ఔత్సాహిక సేవాదళ్ సభ్యులతో ఒక సెంట్రల్ టీమ్ రాష్ట్ర సేవా విభాగం సమన్వయ కర్త/మెడికల్ ఆక్టివిటీ ఇంచార్జీ పర్యవేక్షణలో ఏర్పాటు చేయబడుతున్నది. ఈ టీమ్ సభ్యులు వైద్య సేవలు సమర్థవంతంగా నిర్వహించుటకు మరియు నిర్వాహకులతో సమన్వయము చేయుటకు తోడ్పడగలరు.

స్వామివారు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన వైద్యసేవల నిర్వహణ ద్వారా ఆ యా జిల్లాల అధ్యక్షులు తగు ప్రాధాన్యత ఇచ్చి వారి వారి జిల్లాలలో తగిన టీములు ఏర్పాటు చేసుకొని ఈ వైద్యసేవలు అర్హులైనవారికి అందేలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్